# పారితోషికంలో తగ్గేదే లేదంటున్న ఫాజిల్




మలయాళం సూపర్ స్టార్ ఫహాద్ ఫాజిల్ 'పుష్ప 2' లో ఒక కీలక పాత్ర పోషిస్తున్న సంగతి తెలిసిందే. ఈ సినిమాకి ముందు 'పుష్ప' లో ఫహాద్ ఫాజిల్ కనిపించారు, ఇప్పుడు ఈ సీక్వెల్ లో అతని పాత్ర నిడివి ఇంకా ఎక్కువ ఉంటుంది అన్న విషయం తెలిసిందే. ఈ సినిమా ఆగస్టు 15 న విడుదల కావాల్సి వుంది, కానీ ఇప్పుడు డిసెంబర్ 6 కి వాయిదా పడింది. అయితే ఇంత దూరం వాయిదా పడటంతో అయితే ఇంత దూరం వాయిదా పడటంతో అల్లు అర్జున్ అభిమానులు కొంచెం అసంతృప్తిగా ఉన్నట్టు తెలిసింది. సుకుమార్ దర్శకత్వం వహిస్తున్న ఈ సినిమాని మైత్రి మూవీ మేకర్స్ నిర్మిస్తోంది. ఇక ఈ సినిమాలో ఫహాద్ ఫాజిల్ విషయానికి వస్తే అతను మలయాళంలో చేసిన సినిమా 'ఆవేశం' చాలా పెద్ద విజ్జయం సాధించటమే కాకుండా, వంద కోట్ల క్లబ్బులోకి చేరింది కూడా. మలయాళం పరిశ్రమలో ఫహాద్ ఫాజిల్ ఇప్పుడు పెద్ద సూపర్ స్టార్ అయిపోయారు. మరి అటువంటి సూపర్ స్టార్ తెలుగు సినిమా 'పుష్ప 2' కి తీసుకుంటున్న పారితోషికం ఎంతో తెలిస్తే షాకవుతారు. ఫహాద్ ఫాజిల్ ఈ సినిమా కోసం రోజువారీ పారితోషికం తీసుకుంటారని తెలుస్తోంది. అతను రోజుకి రూ.12.50 లక్షలు పారితోషికం తీసుకుంటారని సమాచారం. ఈ షెడ్యూల్ లో సుమారు నెల రోజులపాటు తన తేదీలను ఈ సినిమా కోసం కేటాయించారు ఫహాద్ ఫాజిల్. ఇంతకు ముందు కూడా చాలా రోజులు ఈ సినిమా కోసం కేటాయించారు. గత రెండు సంవత్సరాల నుండి ఈ సినిమా చిత్రీకరణ జరుగుతోంది, కానీ ఇంకా పూర్తి కాలేదు. అయితే ఇక్కడే ఇంకొక ట్విస్టు కూడా వుంది. ఫహాద్ ఫాజిల్ ఈ సినిమాకి కేటాయించిన తేదీలలో ఒకవేళ చిత్రీకరణ ఎటువంటి పరిస్థితుల్లో అతనితో చెయ్యకపోయినా, చిత్రీకరణ ఆగిపోయినా ఫహాద్ ఫాజిల్ కి పారితోషికం ముట్ట చెప్పాల్సిందే. అదే తెలుగు క్యారెక్టర్ నటులైతే, ఒకవేళ చిత్రీకరణ కాన్సుల్ అయితే ఆరోజు పారితోషికం ఇవ్వరు, కానీ ఫహాద్ ఫాజిల్ కి అలా కాదు, అతనికి ఇవ్వాల్సిందే. అదీ అతని డిమాండ్.చాలాసార్లు అతను ఇచ్చిన తేదీల్లో చిత్రీకరణ జరగని సంఘటనలు కూడా వున్నాయి, అయినా కూడా అతనికి పారితోషికం చెల్లించారు. తెలుగు ఫిల్మ్ మేకర్స్ కి తెలుగు క్యారెక్టర్ నటులంటే అంత చిన్నచూపు, పరభాషా నటులంటే వారు పెట్టిన షరతులు అన్నిటికీ తలవొగ్గి మరీ తీసుకుంటారు.

# కుటుంబకథా చిత్రాలే ఇష్టం: కియారా



కుటుంబంతో కలిసి చూసే సినిమాల్లో నటించడమే నా లక్ష్యం అని అంటోంది బాలీవుడ్ భామ కియారా అద్వాణీ. 'ఫగ్లీ'తో బాలీవుడ్‌లోకి అడుగు పెట్టిన ఈ అందాల తార.. తన నటనతో తెలుగు ప్రేక్షకులనూ మెప్పించింది. త్వరలో 'గేమ్‌ఛేంజర్'తో రావడానికి సిద్ధమవుతున్న కియార.. హిందీ పరిశ్రమలో పదేళ్లు పూర్తి చేసుకుంది. ఈ సందర్భంగా తన అనుభవాలను పంచుకుంటూ ఇన్‌స్టా వేదికగా ఓ పోస్ట్ పెట్టింది. 'నటిగా ఎదగాలనే లక్ష్యంతో నాకు 21ఏళ్లు ఉన్నప్పుడు సినీ కెరీర్‌ను ప్రారంభించాను. అప్పుడు నేనేం చేస్తున్నానో.. ప్రేక్షకులకు ఎలా దగ్గరవ్వాలో కూడా తెలియదు. ఎలాంటి సినిమాలు ఎంచుకోవాలో అవగాహన లేదు. కానీ నా పదేళ్ల ప్రయాణంలో జీవితంలో ఎలా పైకి ఎదగాలో నేర్చుకున్నాను. పాత్రలు, కథల ఎంపికలో మార్పులు చేస్తూ.. కుటుంబంతో కలిసి చూసేలా సినిమాలు తీయాలని నిర్ణయించు కున్నాను. ఇప్పుడిదే నా లక్ష్యం. ఈ ప్రయాణంలో ఎన్నో మరువలేని జ్ఞాపకాలను పోగుచేసుకున్నాను. ఇప్పటికీ రోజూ కొత్తగానే అనిపిస్తుంటుంది. ప్రేమ, కలలు, చిరునవ్వులు, కన్నీళ్లు.. ఇలా ఎన్నో అనుభవాలను ఎదుర్కొన్నాను. నా లక్ష్యాన్ని సాధించడానికి సహకరించిన దర్శకులకు, సహనటులకు, అభిమానులకు కృతజ్ఞతలు' అని చెప్పుకొచ్చింది కియార.

# తండేల్ ప్రేమ ముచ్చట్లు

బతుకుతెరువుకోసం సముద్రం పైకెళ్లి శత్రుదేశానికి చిక్కిన ఓ భర్త పోరాటం. పెనిమిటిని దక్కించుకోటానికి నిండుచూలాలైన భార్య సొంత దేశంలో పడే ఆరాటం.. వెరసి 'తండేల్'. ఆర్థ్రతతో నిండిన ఈ పరిపూర్ణప్రేమకథకు నాగచైతన్య, సాయిపల్లవి నాయకా, నాయికలు. చందు మొండేటి దర్శకత్వంలో గీతా ఆర్ట్స్ పతాకంపై బన్నీ వాసు నిర్మిస్తున్న ఈ చిత్రంపై ప్రారంభం నుంచి అంచనాలు అంబర స్థాయిలోనే ఉన్నాయి. ఈ చిత్రం షూటింగ్ ఇప్పటికే చాలా వరకూ పూర్తయింది. తాజా షెడ్యూల్ హైదరాబాద్ ఆర్ఎఫ్‌సీలో ఈ నెల 10 నుంచి మొదలుకానుందని సమాచారం. ఈ షెడ్యూల్‌లో నాగచైతన్య, సాయిపల్లవిలపై ప్రేమ సన్నివేశాలను చిత్రీకరించనున్నారట దర్శకుడు చందు మొండేటి. నాగచైతన్య ఇందులో మత్స్యకారుడిగా నటిస్తున్న విషయం తెలిసిందే. అత్యున్నత సాంకేతిక విలువలతో తెరకెక్కుతున్న యథార్థగాథ ఇదని దర్శక, నిర్మాతలు చెబుతున్నారు. ఈ చిత్రానికి



కెమెరా: షామ్‌దత్, సంగీతం: దేవిశ్రీ ప్రసాద్, సమర్పణ: అల్లు అరవింద్.

# దేవరలో ఆసక్తికర యాక్షన్ సీన్స్




'దేవర'గా థియేటర్లలో యాక్షన్ హంగామా చూపించనున్నారు ఎన్టీఆర్. ఆయన కథానాయకుడిగా నటిస్తున్న ఈ పాన్ ఇండియా చిత్రాన్ని కొరటాల శివ తెరకెక్కిస్తున్నారు. ఎన్టీఆర్ ఆర్ట్స్, యువసుధ ఆర్ట్స్ సంస్థలు సంయుక్తంగా నిర్మిస్తున్నాయి. జాన్వీ కపూర్ కథానాయిక. సైఫ్ అలీఖాన్ ప్రతినాయకుడిగా నటిస్తున్నారు. ముగింపు దశలో ఉన్న ఈ సినిమాకు సంబంధించిన ఓ ఆసక్తికర అప్‌డేట్‌ను ఛాయాగ్రాహకుడు రత్నవేలు సామాజిక మాధ్యమాల వేదికగా పంచుకున్నారు. ఎన్టీఆర్, సైఫ్‌లపై గోవా అడవుల్లో ఓ ఆసక్తికర యాక్షన్ సీక్వెన్స్‌ను పూర్తి చేసినట్లు తెలిపారు. దీనికి స్టంట్ మాస్టర్ పీటర్ హెయిన్స్ నేతృత్వం వహించారు. భారీ వర్షాలతో ప్రతికూల వాతావరణం ఉన్నప్పటికీ తారక్, సైఫ్‌లతో పాటు మిగిలిన చిత్ర బృందం సహకారంతో ÷టన్ను పూర్తి చేసినట్లు వెల్లడించారు. ప్రస్తుతం తదుపరి షెడ్యూల్ థాయ్‌లాండ్‌లోని క్రాబీ దీవుల్లో ప్రారంభించేందుకు చిత్ర బృందం సిద్ధమవుతోంది. ఇందులో భాగంగా అక్కడ ఎన్టీఆర్, జాన్వీలపై ఓ రొమాంటిక్ గీతాన్ని చిత్రీకరించనున్నారు. దీనికోసం వాళ్లిద్దరూ ఇప్పటికే అక్కడికి పయనమయ్యారు. మాస్ యాక్షన్ థ్రిల్లర్‌గా ముస్తాబవుతోన్న ఈ సినిమా రెండు భాగాలుగా ప్రేక్షకుల ముందుకు రానుండగా.. తొలి భాగం 'దేవర: పార్ట్ 1' పేరుతో సెప్టెంబరు 27న విడుదల కానుంది. దీనికి అనిరుధ్ సంగీతమందిస్తున్నారు.

# ధనుష్ స్వీయ సినిమా రాయన్



తమిళ నటుడు ధనుష్ ప్రస్తుతం వరుస సినిమాలతో లైన్‌లో పెడుతున్నాడు. ఇప్పటికే ఈ ఏడాది సంక్రాంతికి 'కెప్టెన్ మిల్లర్' సినిమాతో ప్రేక్షకుల ముందుకు వచ్చి మంచి హిట్ అందుకున్న ఈ హీరో ప్రస్తుతం శేఖర్ కమ్ముల దర్శకత్వంలో కుబేరా అనే సినిమా చేస్తున్నాడు. ఇక ఈ సినిమా అనంతరం ధనుష్ తన 50వ సినిమాను ప్రకటించిన విషయం తెలిసిందే. ధనుష్ స్వీయ దర్శకత్వంలో వస్తున్న ఈ సినిమా పేరు రాయన్. ఇప్పటికే ఈ సినిమా నుంచి ఫస్ట్ లుక్‌ను విడుదల చేయగా.. మటన్ కొట్టు రాయన్‌గా ధనుష్ లుక్ వైరల్ అయ్యింది. ఇక ఇదే సినిమాలో సందీప్ కిషన్‌తో పాటు కాళిదాస్ జయరాం కీలక పాత్రలు పోషిస్తున్నారు. ఈ చిత్రం జూన్ 13న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఇక విడుదల తేదీ దగ్గరపడుతుండటంతో మేకర్స్ ప్రమోషన్స్ మొదలుపెట్టారు. ఇప్పటికే ఫస్ట్ సింగిల్‌ను విడుదల చేసిన చిత్రబృందం పీచు మిఠాయి అంటూ రొమాంటిక్ పాటను విడుదల చేసింది. ఇక ఈ పాటలో సందీప్ కిషన్, అపర్ణ బాలమురళి రోమాన్స్ ఆకట్టుకునేలా ఉంది. విజయ్ ప్రకాశ్,

హరిప్రియ కలిసి పాడిన ఈ పాటకు రామజోగయ్య శాస్త్రి సాహిత్యం, ఎఆర్ రెహమాన్ సంగీతం అందించారు. ఈ సినిమా తమిళం, తెలుగు, మలయాళ, కన్నడ భాషల్లో విడుదల కానుంది. ఈ చిత్రంలో అపర్ణ బాలమురళి, విష్ణువిశాల్, దుషారా విజయన్, సెల్వ రాఘవన్, ఎస్‌జే సూర్య కీలక పాత్రలు పోషిస్తున్నారు.

# దర్శకుడు విజయభాస్కర్ రంగప్రవేశం

### కొడుకు శ్రీకమల్ హీరోగా ఉషాపరిణయం మూవీ

టాలీవుడ్ సీనియర్ దర్శకుడు కే. విజయ్ భాస్కర్ గురించి ప్రత్యేక పరిచయం అక్కర్లేదు. 'నువ్వే కావాలి', 'మన్మథుడు', 'నువ్వు నాకు నచ్చావ్', 'జై చిరంజీవ' లాంటి ఆల్‌టైమ్ ఫ్యామిలీ బ్లాక్‌బస్టర్‌లను టాలీవుడ్‌కు అందించాడు. ఇక చాలారోజులుగా సినిమాలకు దూరంగా ఉంటున్న విజయ్ భాస్కర్ తన కొడుకు కోసం మళ్ళీ మెగాఫోన్ పట్టాడు. ఆయన దర్శకత్వంలో వస్తున్న తాజా చిత్రం 'ఉషాపరిణయం' లవ్ ఈజ్ బ్యూటిఫుల్ అనేది ఉప శీర్షిక. ఈ సినిమాలో విజయ్ భాస్కర్ కొడుకు శ్రీకమల్ హీరోగా నటిస్తున్నాడు. ఇప్పటికే మూవీకి సంబంధించి ఫస్ట్ లుక్ విడుదల చేసిన చిత్రబృందం తాజాగా టీజర్ వదిలింది. ఇక ఈ టీజర్ గమనిస్తే.. విజయ్ భాస్కర్ చాలా ఏండ్ల తర్వాత మళ్లీ ఓ సరికొత్త ఫీల్‌గుడ్ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్‌తో రాబోతున్నట్లు తెలుస్తుంది.

# ఫేక్ అకౌంట్లతో జాగ్రత్త

## హెచ్చరించిన జాన్వీ కపూర్



బాలీవుడ్ బ్యూటీ జాన్వీకపూర్ ఎప్పుడూ సోషల్ మీడియాలో యాక్టివ్‌గా ఉంటూ ఫొటోలు, సినిమాల విశేషాలు పంచుకుంటారు. తాజాగా ఆమె పేరుతో ఉన్న ఓ ఎక్స్ అకౌంట్‌లో అసభ్యకరమైన పోస్ట్‌లు దర్శనమిచ్చాయి. దీంతో ఈ ఖాతాలపై టీమ్ క్లారిటీ ఇచ్చింది. 'డిజిటల్ ప్రపంచంలో ఎవరి పేరుతోనైనా అకౌంట్ క్రియేట్ చేయడం సులభంగా మారింది. జాన్వీకపూర్‌కు అధికారిక ఎక్స్ (ట్విటర్) ఖాతా లేదని మరోసారి స్పష్టం చేస్తున్నాం. దయచేసి ఈ ఫేక్ అకౌంట్‌లను ప్రోత్సహించకండి. వాటిని ఫాలో కావొద్దు. వీటిలో పోస్ట్ చేసే సమాచారాన్ని నమ్మొద్దు. మీ అందరి సహకారానికి ధన్యవాదాలు' అని అప్రమత్తంగా ఉండాలని టీమ్ కోరింది. ఆమె పేరుతో ఎక్స్‌లో ఉన్న నకిలీ ఖాతాల వివరాలను పేర్కొంది. జాన్వీ ఫ్యాన్స్‌తో టచ్‌లో ఉండడం కోసం కేవలం ఇన్‌స్టానే వాడతారని టీమ్ పేర్కొంది. ప్రస్తుతం ఈ బ్యూటీకి ఇన్‌స్టాలో 24 మిలియన్ల మందికి పైగా ఫాలోవర్స్ ఉన్నారు. ఇటీవల 'మిస్టర్ అండ్ మిసెస్ మహి' ప్రమోషన్స్‌లో జాన్వీ మాట్లాడుతూ.. సోషల్ మీడియా అంటే తనకు భయమని తెలిపారు. ప్రముఖ సోషల్ మీడియా వెబ్‌సైట్ రెడిట్ ను తనకంటే తన చెల్లి ఖుషీనే ఎక్కువగా వాడుతుందని చెప్పారు. ఇందులో విశేషాలు చెల్లిని అడిగి తెలుసుకుంటానని ఆమె వెల్లడించారు. ఇటీవలే ఈ చిత్రంతో విజయాన్ని అందుకున్న ఈ బ్యూటీ ప్రస్తుతం తెలుగులో రెండు సినిమాలతో బిజీగా ఉన్నారు. ఎన్టీఆర్, రామ్‌చరణ్ సరసన నటిస్తున్నారు.

# అతనే పర్‌ఫెక్ట్‌మ్యాన్ !

ఈ ఏడాది మార్చిలో చిరకాల స్నేహితుడు మాథిస్‌బోను పెళ్లాడింది పంజాబీ భామ తాప్సీ. కొద్దిమంది కుటుంబ సన్నిహితుల సమక్షంలో రాజస్థాన్ ఉదయ్‌పూర్‌లో వారి వివాహం జరిగింది. తన పెళ్లి గురించి ఇప్పటివరకు ఎలాంటి విశేషాలను పంచుకోలేదు తాప్సీ. తాజాగా ఇచ్చిన ఇంటర్వ్యూలో వివాహంతో పాటు తన భర్త మాథిస్‌బో గురించి ఆసక్తికరమైన విషయాలను వెల్లడించింది. కాలేజీ రోజుల నుంచి తాను కొంతమంది అబ్బాయిలతో డేటింగ్ చేశానని, అయితే మాథిస్‌బోలో తాను పర్‌ఫెక్ట్‌మ్యాన్‌ను చూశానని తాప్సీ పేర్కొంది. 'మాది ఒక్కరోజులో చిగురించిన ప్రేమకాదు. ఒకరినొకరు అర్థం చేసుకోవడానికి చాలా సమయం పట్టింది. మాథిస్‌తో చేసిన ప్రయాణంలో నేను చాలా సెక్యూర్డ్‌గా ఫీలయ్యాను. అతను బ్యాడ్మింటన్ ప్లేయర్ కాబట్టి ఎప్పుడూ పాజిటివ్ దృక్పథంతో కనిపించేవాడు. సవాళ్లను స్వీకరించడానికి ఎల్లప్పుడూ సిద్ధంగా ఉండే మనస్తత్వం అతనిది. ఈ లక్షణాలు నచ్చే అతన్ని పెళ్లాడాను' అని తాప్సీ చెప్పుకొచ్చింది. భిన్న దేశాలకు చెందిన ఇద్దరి మధ్య సాంస్కృతికంగా భేదాలు ఉన్నప్పటికీ..మాథిస్‌కు భారతీయ సంప్రదాయాలపై మంచి అవగాహన ఉందని తాప్సీ పేర్కొంది.



# రాములు కన్నీరు పెట్టిస్తున్నడు



'మల్లేశం' చిత్రంతో సక్సెస్‌ఫుల్‌గా సెకండ్ ఇన్నింగ్స్‌ను మొదలుపెట్టారు నటుడు ఆనంద చక్రపాణి. క్యారెక్టర్ ఆర్టిస్టుగా తనదైన ముద్రతో రాణిస్తున్న ఆయన.. ఇటీవల విడుదలైన 'రాజు యాదవ్' చిత్రంలో ట్యాక్సీ డ్రైవర్ రాములుగా కీలక పాత్ర పోషించారు. ఆ పాత్రకు విమర్శకుల ప్రశంసలు దక్కుతున్నాయి. ఈ నేపథ్యంలో ఆనంద చక్రపాణి 'నమస్తే తెలంగాణ'తో పంచుకున్న సంగతులు..కొడుకు భవిష్యత్తు కోసం తపిస్తూ, అతను అప్రయోజకుడైపోతున్నాడని సంఘర్షణ పడే తండ్రిగా 'రాజు యాదవ్' చిత్రంలో నా పాత్రను దర్శకుడు అద్భుతంగా తీర్చిదిద్దాడు. కథ చెప్పినప్పుడు సాధారణంగా అనిపించినా..సెట్స్‌మీదకు వెళ్లిన తర్వాత నా పాత్రలో ఎంతటి బలమైన ఉద్వేగాలు ఉన్నాయో అర్థమైందిఈ పాత్రలో నేను పరకాయ ప్రవేశం చేశాను. షూటింగ్ సమయంలో ఓ రకమైన ట్రాన్స్‌లోకి వెళ్లిన ావన కలిగింది. ముఖ్యంగా కొడుకు చావు ఘట్టంలో రాములు ప్రదర్శించిన నటన ప్రతి ఒక్కరినీ కంటతడి పెట్టించింది. ఆ సన్నివేశాల్లో తాము ఏడుపును ఆపుకోలేకపోయామని చాలా మంది నాతో అన్నారు. ప్రీవ్యూ చూసినప్పుడు నేను కూడా ఏడ్చాను.'రాజు యాదవ్' సినిమాకు సంబంధించిన అనేక రివ్యూలలో నా పర్‌ఫార్మెన్స్ అద్భుతంగా ఉందని ప్రశంసించారు. ట్కక్లైమాక్స్ ఘట్టాల్లో నా నటన ప్రధానాకర్షణగా నిలిచిందని రాశారు. ప్రముఖ రచయిత, దర్శకుడు జె.కె.భారవి నా నటన గుండెను మెలిపెట్టిందని చెప్పారు. 'రాజు యాదవ్' సినిమా విషయంలో నాకు లభిస్తున్న ప్రశంసలు కొత్త ఉత్సాహాన్నిచ్చాయిప్రస్తుతం 'ఉరుకు పటేలా' చిత్రంలో సాఫ్ట్ విలన్ క్యారెక్టర్ చేస్తున్నా. 'షష్టిపూర్తి' చిత్రంలో రాజేంద్రప్రసాద్‌గారి సహచరుడిగా మంచి పాత్ర దొరికింది.

# మ్యాసీవ్ మట్కా

యువహీరో వరుణ్‌తేజ్ నటిస్తున్న మాస్ యాక్షన్ ఎంటర్‌టైనర్ 'మట్కా'. 'పలాస' చిత్రంతో దర్శకుడిగా గుర్తింపు తెచ్చుకున్న కరుణకుమార్ ఈ చిత్రానికి దర్శకుడు. రజనీ తాళ్లూరి, డాక్టర్ విజయేందర్‌రెడ్డి తీగల నిర్మాతలు. హై బడ్జెట్‌తో, అత్యున్నత సాంకేతిక విలువలతో తెరకెక్కుతున్న ఈ సినిమా కొత్త షెడ్యూల్ ఈ నెల 19 నుంచి మొదలుకానుంది. ఇందు కోసం హైదరాబాద్ ఆర్ఎఫ్‌సీలో మ్యాసీవ్ సెట్‌ను మేకర్స్ నిర్మించారు. నటుడిగా వరుణ్ కెరీర్‌లో ఈ సినిమా ఓ చాలెంజింగ్ మూవీ ఇదని, ఇందులో ఆయన నాలుగు డిఫరెంట్ గెటప్పుల్లో కనిపించనున్నారని మేకర్స్ తెలిపారు. దేశాన్ని కదిలించిన ఓ యథార్థ సంఘటన ఆధారంగా డిఫరెంట్ టైమ్స్‌లో సెట్ చేయబడిన కథ



Owner, Editor, Printed & Published : Gillala Buchi Reddy 12-114/1/85, Krishna Sai Nagar, Peerzadiguda, Medipally Mandal, Medchal-Malkajgiri District -500098. Telangana. Printed at S.A Printers,D-No. 3-92 Shed No 2, Sy No 45 & 49, Sadasiv Nagar, Narapally Village, Ghatkasar Mandal, Medchal-Malkajgiri District -500098, Telangana, RNI NO : TELTEL/2023/86487 Cell: 8125972476. website : quicktodaynews.com .com, e-mail : quicktodaynews@gmail.com